بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم     وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 18.11.2016 (Telugu)**

**ప్రపంచములోని అనేక జమాఅతుల వలె కెనడా జమాఅత్ కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము ముందడుగు వేయు జమాఅతులలో గలదు. జమాఅత్ పరిచయం పెరుగుటకు, ఇస్లాం పరిచయం పెరుగుటకు ప్రెస్‌లో ఏదేని మన వార్త రావాలని గతములో ప్రయత్నించేవారము. కాని ప్రెస్ మరియు మీడియా ఎన్నో సాకులు చెప్పేది. కానిప్పుడు మేము ఇమామ్ జమాఅత్ ఇంటర్వ్యూ తీసుకోవాలి, వారితో మాట్లాడాలి కనుక మాకు సమయము కేటాయించాలని మీడియా వారు మన వెనుక తిరుగుచున్నారు.**

**కెనడా శుభప్రదమైన పర్యటన వివరముల విశ్వాసపూరిత ప్రస్తావన.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 18.11.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

గత కొద్ది రోజుల క్రితం కెనడాలో నేను పర్యటించిన విషయము అందరికి తెలిసినదే. సుమారు ఆరు వారముల కార్యక్రమముండెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటన అన్ని విధాలా అనగా జమాఅత్ కార్యక్రమముల ప్రకారము కూడ, ఇతరులతో జరిగే కార్యక్రమముల ప్రకారము కూడ సఫలమైనది. కెనడా వార్షిక సభ తరువాత సభ గురించి ప్రజల అభిప్రాయములు, నిర్వహన విషయములు, అల్లాహ్ తఆలా అనుగ్రహములకు కృతజ్ఞత వంటి విషయములను సభ తరువాత వచ్చిన ఖుత్బలోనే ప్రస్తావించియుంటిని. కనుక నేడు మిగతా పనులు, కార్యక్రమములను ప్రస్తావింతును.

ప్రపంచములోని అనేక జమాఅతుల వలె కెనడా జమాఅత్ కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము ముందడుగు వేయు జమాఅతులలో గలదు. ప్రత్యేకంగా ప్రెస్ మరియు మీడియాలో నవయువకులు చాలా పని చేసినారు. విస్తృత రూపంలో పరిచయం చేయుటకు ప్రయత్నించినారు. వీరి ప్రయత్నములకు కూడ అల్లాహ్ తఆలా ఫలితము నొసంగెను. ఇది కేవలం అల్లాహ్ తఆలా శుభమే. వీరు వ్రేళ్లు పెట్టగానే అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించెను. మా అంచనాలను మించి మాకు స్పందన లభించినదని స్వయముగా ఈ బాలలు కూడ ఒప్పుకున్నారు.

అల్లాహ్ తఆలా కృపానుసారము అక్కడ మూడు క్రొత్త మస్జిదులను నిర్మించినారు. కాని రెండు ఉత్సవములలో ఇతరులను కూడ ఆహ్వానించిరి. లోక్ సభలో కూడ ఒక వేడుక జరిగినది. York విశ్వవిద్యాలయములో కూడ సంబోధించితిని. టొరంటూలో కూడ పీస్ సింపోజియం జరిగినది. కేల్గిరిలో పీస్ సింపోజియం జరిగినది. వీటిలో ఇస్లామీయ బోధనలను ఇతరులకు తెలిపే అవకాశం లభించినది. ప్రతి చోట అల్లాహ్ తఆలా కృపానుసారము ఇస్లామీయ బోధనల అందమును అంగీకరించినారు. మొదట నేను టొరంటూలో మీడియా కవరేజ్‌ను ప్రస్తావించుతాను. టొరంటూలో మూడు ఇంటర్వ్యూలు జరిగినవి. వీటిలో ఒకటి గ్లోబల్ న్యూజ్ టొరంటు కూడ యుండెను. ఈ ఇంటర్వ్యూ ప్రసారం చేయబడినది. సుమారు మూడు లక్షల మంది చూసినారు. 2వ ఇంటర్వ్యూ సి.బి.సి.ది యుండెను. ఇది వారి నేషనల్ న్యూజ్ చానల్. సుమారు అర గంట వ్యవధి గల ఈ కార్యమ్రము నేషనల్ టెలివిజన్‌లో చూపబడెను. దీనితో 10 మిలియన్ కెనడా ప్రజలకు సందేశమందినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను తరువాతి కార్యక్రమము అనగా సభ తరువాత వారి రాజధాని అయిన ఆట్వాలో జరిగిన కార్యక్రమము గురించి తెలుపుతాను. వివిధ రకాలుగా దాదాపు పొద్దంతా అక్కడ కార్యక్రమము జరిగినది. పనులలో తలమునకలై ప్రజలతో భేటీలు జరిగినవి. ప్రధాన మంత్రితో కూడ విడిగా భేటి జరిగినది. అనంతరం మంచి వాతావరణములో వారి కొందరి మంత్రులతో కూర్చొని భేటి అయినాను. జమాఅత్‌తో వారు చేసిన సహాయ సహాకారమునకు కూడ వారికి నేను కృతజ్ఞతలు తెలిపినాను.

లోక్ సభలోని ఒక హాల్లో వేడుక జరిగినది. అక్కడ కెనడా ప్రభుత్వపు 6 మంత్రులు, 57 నేషనల్ పార్లమెంట్ సభ్యులు, 11 దేశ ప్రతినిధులు. అమెరికా ఎంబస్సీ ప్రథమ సెక్రెటరీ, లీబియా ఎంబస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఓంటారియా రాష్ట్ర మంత్రులు కూడ పాల్గొనిరి. 30 కంటే ఎక్కువ ప్రత్యేక వ్యక్తులు కార్యక్రమములో పాల్గొన్నారు. వీరిలో చీఫ్ ఆఫ్ స్టాఫ్, మంత్రులు కూడ యుండిరి. ఇంకా evangelical fellowship డైరెక్టర్ పాల్గొనిరి. కెనడియన్ రెడ్ క్రాస్

చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ కూడ పాల్గొనిరి. ఆర్.సి.ఎమ్.పి. అసిస్టెంట్ కమీషనర్ పాల్గొనిరి. యూనివర్సిటి ఆఫ్ ఆట్వా, కార్లఇటన్ యూనివర్సిటి ప్రొఫెసర్ పాల్గొనిరి. కొందరు dean, ఉపాధ్యక్షులు కూడ యుండిరి. కెనడియన్ కౌన్సిల్ ఫర్ ముస్లిం డైరెక్టర్ కూడ పాల్గొనిరి. యు.ఎస్. ప్రభుత్వ ప్రతినిధులు, think tank సభ్యులు పాల్గొనిరి. అనగా తమను తాము ప్రాపంచిక వ్యవహారములను నడిపేవారిగా భావించబడే వారి సమూహము (gathering) అక్కడ గుమికూడెను. అక్కడ ఇస్లామీయ బోధనను వివరించే అవకాశము లభించినది. వారు రెండు రకాల ఆచరణలను చూపుతారు. దీనిని నేను స్పష్టము చేసినాను. కేవలం ముస్లిములనే దూషించకుండా మీ పనులను కూడ గమనించగలరు. మీ వలన కొన్ని సార్లు కొన్ని చోట్ల అశాంతి ఏర్పడుచున్నది. ఈ ఉపన్యాసము గూర్చి గల అభిప్రాయములను నేను ప్రస్తావించుతాను.

లోక్ సభ సభ్యురాలైన జోడీ సేగ్రు గారిట్లనిరి. మనమెలా మూడవ ప్రపంచ యుద్ధము నుండి మోక్షము పొందాలనే ఉపదేశములతో నేడు ఇమామ్ జమాఅత్ ఉపన్యాసము నిండియుండెను. ఇప్పుడిచ్చిన సందేశమును ప్రపంచమంతటా వ్యాపింపజేయవలసిన అవసరమున్నదని వీరనిరి.

మరో లోక్ సభ సభ్యులు కీవన్‌వాన్ ఇట్లనిరి. సంక్షిప్త పదములలో అనేక శీర్షికలను వివరించినారు. ఇమామ్ జమాఅత్ తమ ఉపన్యాసములో పవిత్ర ఖుర్ఆన్‌లోని చాలా సూచనలు ఇచ్చినందుకు నాకు ఆనందము కలగినది. ఇదే విధముగా ఇస్రాయీలీ సఫీర్ కూడ అక్కడ యుండిరి. వారిట్లనిరి. శాంతి కొరకు ఇది చాలా ముఖ్యమైన సందేశము. నేడు ఇస్లాం గురించి నా ఆలోచన మారిపోయినది. దాని గౌరవము పెరిగిపోయినది. ఈ ఉపన్యాసమును ప్రచురించవలెను. అధికాధిక ప్రజల వరకు చేర్చవలెను. ప్రజలు ఈ సందేశమును అనుసరించినచో ప్రపంచ ఆందోళనకర సమస్యలు కూడ పరిష్కరించబడును. ఈ ఉపన్యాసములోని సహనము అనే అంశము నాకు చాలా నచ్చడమే కాక ప్రజలందరి హక్కులు చెల్లించవలెను, ముస్లిములైనను లేదా యూదులైనను అందరి హక్కులు చెల్లించవలెనను విషయము నచ్చినది.

లోక్ సభ సభ్యులు 'నకోలాడి ఓరియో' తమ అభిప్రాయమును తెలుపుచు ఇట్లనిరి. ఉపన్యాసము చాలా మంచిగుండెను. అందులో ప్రాపంచిక విషయమలన్నిటిని సంక్షిప్తముగా వివరించినారు. ధర్మ కోణములో వారు ప్రపంచ సమస్యలను వివరించినారు. ఇంతకంటే మంచి ఉపన్యాసమును బహుశ నేను వినలేదు. ప్రపంచము ఎదుర్కొంటున్న విషయములన్నిటిని వారు వివరించినారు. శాంతి గురించి ఒక వ్యక్తి తెలుపే సమావేశములో పాల్గొన్నందుకు నాకు సంతోషము కలిగినది.

జర్మన్ ప్రతినిధి వర్నర్‌వెంట్ ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ భవిష్యత్తును వివరించినారు. మేము కూడ ఇటువంటి భవిష్య శాంతినే కోరుచున్నాము. ఇస్లాం శాంతియుత ధర్మమని, యూరప్‌నకు వచ్చే వారితో మేము కలిసి మెలిసి యుండగలమని వారి ఉపన్యాసముతో మాకు తెలిసినది. మనమందరము ప్రపంచ ఉన్నతి కొరకు ప్రయత్నించవలెననే వారి ఉపన్యాసములోని చాలా ముఖ్యమైన సందేశము. ప్రజలు వ్యక్తిగతంగా తమ జీవితమును గడిపేందుకు అనుమతి లభించుటను నమ్మకముగా చేయవలెను.

పార్లమెంట్ హాల్ యొక్క మీడియా కవరేజ్ గురించి తెలుపుతాను. మొదటి విషయమేమనగా ప్రధాన మంత్రి గారు తమ ట్వీట్ ఖాతాలో నేడు ఆట్వాలో అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఖలీఫా మిర్జా మస్రూర్ అహ్మద్‌తో కలిసి నాకు చాలా ఆనందము కలిగినదని వ్రాసిరి. ఫోటో కూడ ఇచ్చినారు. అనంతరం ఆ ట్వీట్ కొనసాగినది. పత్రికలతో పాటు ఇతర సాధనాల ద్వారా వేడుక వార్త సుమారు నాలుగున్నర మిలియన్ ప్రజల వరకు అందినది. ఇంకా టొరంటూలోని ఐవానె తాహిర్‌లో పీస్ సింపోజియమ్ జరిగినది. అందులో 614 మంది జమాఅతేతరులు, ముస్లిమేతరులు వివిధ ప్రాంతముల మేయర్స్, కౌన్సిలర్స్, పత్రికల జర్నలిస్టులు, డైరెక్టర్లు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, వివిధ శాఖలకు చెందిన వారు పాల్గొన్నారు.

presbyterian church ఇట్లనిరి. నేడు అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసముతో నేను చాలా ప్రభావితమైనాను. ఎందుకనగా ఈ సందేశము శాంతి, ప్రేమ, ఆశతో కూడియుండెను. అది కులమతాలు, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు అతీతమైనది. ఒక ప్రత్యేక సమయము, ప్రాంతమునకు చెందకుండా మొత్తం ప్రపంచాని కొరకు యుండెను. ఈ ఉపన్యాస ప్రాముఖ్యత మరొకటి ఏమనగా నేడు ప్రపంచములో అనేక అపోహలు, భయాందోళనలు ఏర్పడినవి. మన ముధ్య ఏకాభిప్రాయము గల విషయములు ఎక్కువ యున్నవి, భేదాలు తక్కువ యున్నవని నేటి సందేశములో స్పష్టమయ్యెను. ప్రజలు వినవలసిన ఇదొక పెద్ద శుభవార్త.

మరొక అతిథి గ్రెగ్ కెనడీ, వీరి సోదరి ఇస్లాం స్వీకరించినారు, ఇట్లనిరి. నేడు నేను నా సోదరితో వచ్చినాను. ఎందుకనగా ఆమె కొద్ది కాలము క్రితమే ఇస్లాం స్వీకరించిరి. అహ్మదియ్య జమాఅత్ బోధనలు ఏమిటో మేము చూడదలచితిమి. నేడు జమాఅత్ ఇమామ్ సందేశము విని ఇంత ప్రేమించే, సహకరించే, ప్రజలకు సేవ చేసేవారిలో నా సోదరి చేరినదని నాకెంతో ఆనందము కలిగినది. నేడు నేను నేర్చుకున్న విషయముల వలన చాలా సంతోషంగా యున్నాను.

నాయిల్ అసోసియేషన్ అధ్యక్షులైన లోక్ సభలో పాల్గొన్న మరొకరు ముహమ్మద్ హాలావాజి ఇట్లనిరి. నేను లోక్ సభలో ఇమామ్ జమాఅత్ ఉపన్యాసమును విన్నాను. లోక్ సభలో ఈ తరహా ఉపన్యాసము ఒక ముస్లిం చేయవచ్చునని నాకు నమ్మకం రాకుండెను. ఎలాంటి భయాందోళన లేకుండెను. చాలా అభయ స్థితిలో తమ ఉపన్యాసము చేసినారు. ఇదే ఇస్లాం సరియైన, నిజమైన సందేశమని ప్రజలకు నమ్మకం కలిగినది. జరుగుచున్న యుద్ధముల వెనుక గల వ్యక్తులు వీటితో స్వంత ప్రయోజనము పొందుచున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మూడవ వేడుక యార్క్ యూనివర్సిటీలో జరిగినది. యార్క్ యూనవర్సిటీ కెనడాలోని పెద్ద యూనివర్సిటీలలో పరిగణించబడును. ఇందులో 11 ఫెకల్టీస్ యున్నవి. ప్రధాన క్యాంపస్‌లో 53 వేల కంటే అధిక విద్యార్థులు చదువుకొంటున్నారు. కనెడాలో మూడవ అతి పెద్ద యూనివర్సిటీ. ఒక విద్యార్థిని ఫేరల్ క్రెస్ ఇట్లనిరి. ఇదొక సువర్ణ అవాకశమై యుండెను. ఇస్లాం స్వచ్ఛమైన బోధనలు మాకు తెలిసినవి. ఇప్పుడు మాకు ఇస్లాం గురించి కొంత అవగాహన వచ్చినది.

అనంతరం మేము సిస్కాటౌన్ వెళ్లినాము. అక్కడ కూడ కొన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌లు జరిగినవి. జమాఅత్ కార్యక్రమములు కూడ యుండెను. రేడియో, ప్రెస్ ద్వారా 1.78 మిలియన్ ప్రజల వరకు సందేశము అందినది. అనంతరం మస్జిద్ మహ్మూద్ రిజైనా ప్రారంభోత్సవము జరిగినది. అక్కడ మస్జిద్ గురించి ఒక రిసప్షన్ జరిగినది. 200 మంది అతిథులు పాల్గొనిరి. ఇందులో సిస్కాటౌన్ రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి, రిజైనా నగర మేయర్, పబ్లిక్ సేఫ్టీ మంత్రి, అపోజిషన్ డిప్యూటి హౌజ్ లీడర్, యూనివర్సిటి ఆఫ్ సిస్కాటౌన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూనివర్సిటి ఆఫ్ రిజైనా రిలీజియస్ శాఖ హెడ్ ప్రొఫెసర్, పాద్రి, పోలీస్, ఇతర శాఖలకు చెందిన అతిథులు పాల్గొనిరి.

ప్రపంచ మతాల ఒక ప్రొఫెసర్ గారు రిజైనా మస్జిద్ ప్రారంభోత్సవము సమయమున ఉపన్యాసము విన్న తరువాత ఇట్లనిరి. చాలా విజ్ఞావంతమైన, ఆకర్షనీయమైన ఉపన్యాము. ప్రపంచ మతాల ప్రొఫెసర్‌గా నేను వినిన సర్వ ఉపన్యాసములలో ఉత్తమమైయుండెను.

సిస్కాచవాన్ లీడర్ ఆఫ్ అపోజిషన్ Trent Wotherspoon ఇట్లనిరి. నేటి సమావేశము ఒక అందమైన సమావేశము. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉపన్యాసము చాలా శక్తివంతమై, ముఖ్యమైనదై యుండెను. మన మతాలలో ఏకాభాప్రాయము గల విషయములను ఎత్తిచూపిరి. మనము మన కొరకు ఇష్టపడినదే ఇతరుల కొరకు ఇష్టపడాలను సందేశము మనందరికి ముఖ్యమైనదై యుండెను. మనమందరము ఆచరించవలసిన విలువలను ఇమామ్ జమాఅత్ సూచించినారు. మన రిజైనా నగరము లేదా మన రాష్ట్రము సిస్కాచవాన్‌ను దృఢపరచుటకే కాక మన దేశము, మన ప్రపంచమును దృఢపరచుటకు ఈ విలువలు ఉపయోగపడును.

రిజైనాలో మస్జిద్ ప్రారంభోత్సవము తరువాత మీడియా కవరేజ్ లభించినది. వివిధ టి.వి., పత్రికలతో ప్రెస్ కాన్ఫరెన్స్‌లు కూడ జరిగినవి. వ్యక్తిగత ఇంటర్వ్యూలు కూడ జరిగినవి. టి.వి., రేడియో, పత్రికల సుమారు ఏడుగురు విభిన్న ప్రెస్ విలేఖరులు పాల్గొనిరి. రిజైనా మస్జిద్ ప్రారంభోవత్సవము వలన, ప్రెస్ కాన్ఫరెన్స్ ఫలితముగా 1.97 మిలియన్ ప్రజల వరకు ఇస్లాం సందేశము అందినది. ఇదే విధముగా లైడ్ మినిస్టర్‌లో బైతుల్ అమాన్ ప్రారంభోత్సవము జరిగినది. ఇదొక చిన్న ప్రాంతము. అక్కడి రిసెప్షన్‌లో 49 మంది జమాఅతేతర అతిథులు పాల్గొన్నారు. సిస్కాచవాన్ శాసనసభ సభ్యుడు, మాజీ లోక్ సభ సభ్యుడు, క్రొత్తగా ఎన్నికైన మేయర్, సమీప ప్రాంత మేయర్లు, డిప్యూటి మేయర్లు, ప్రొఫెసర్లు, విలేఖరులు, ఇతర శాఖలకు చెందినవారు పాల్గొన్నారు.

ఇమిగ్రేషన్ మరియు డిఫెన్స్ మాజీ మంత్రి Jason Kenney తో మనకు చాలా కాలము నుండి పరిచయం గలదు. జమాఅత్‌తో, నాతో వ్యక్తిగతంగా కూడ వారికి మంచి సంబంధమున్నది. ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఒక్క చిన్న జమాఅత్ అయినను చాలా చురుకుగా పని చేయును. ఇస్లాం ప్రకాశవంతమైన చిత్రమును ప్రపంచమునకు చూపుచున్నది. నేటి ఉపన్యాసములో అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఇస్లాం, మస్జిద్ గురించి ప్రజల హృదయములలో గల వ్యతిరేక సకల ఆలోచనలకు సమాధానముండెను.

వేడుకలో పాల్గొన్న ఒక అతిథి జాన్ గొరెల్లా ఇట్లనిరి. ఎప్పుడైనా ఏదేని ఉగ్రవాద దాడి జరిగినప్పుడు అందరి కంటే ముందు అహ్మదియ్య జమాఅత్ పరస్పరం సంబంధములను పెంచుటకు, వివిధ మతములను ఏకము చేయుటకు ప్రయత్నించుచున్నది. స్వదేశమును ప్రేమించుట విశ్వాసములో ఒక భాగమను ఇస్లాం బోధనను అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ సందేశములో సూచించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. 11 నవంబర్ జుమా తరువాత పీస్ సింపోజియమ్ జరిగెను. ఈ వేడుకలో సుమారు 644 మంది అతిథులు పాల్గొన్నారు. కొద్ది రోజుల క్రితమే ప్రధాన మంత్రి పదవి నుండి తప్పుకున్న మాజీ ప్రధాన మంత్రి గారు కూడ పాల్గొనిరి. అల్బర్టా హ్యూమన్ సర్వీస్ మంత్రి పాల్గొన్నారు. కేల్గిరి మాజీ, ప్రస్తుత మేయర్ పాల్గొన్నారు. ఇంతకు

ముందు ప్రస్తావించిన మాజీ మంత్రి Jason Kenney కూడ అక్కడికి వచ్చిరి. యూనివర్సిటీ డీన్, వైస్ చాన్సిలర్ కూడ వచ్చిరి. కొందరు సీమప మేయర్లు, డిప్యూటి మేయర్లు కూడ వచ్చినారు. రెడ్ డియర్ కాలెజ్ ప్రెసిడెంట్, egislative assembly సభ్యులు, వివిధ శాఖలకు చెందిన వారు పాల్గొనిరి. ఆరు వందల కంటే అధికముగా ప్రజలు పాల్గొనిరి.

కెనడా మాజీ ప్రధాన మంత్రి Stephen Harper తమ అభిప్రాయములను వెల్లడించుచు ఇక్కడ ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ అనేక ప్రాంతములలో ఉపన్యసించుచుండగా విన్నాను. వారు సదా ఇస్లాం శాంతియుత సందశమును ప్రపంచానికి అందించినారు. ఇదొక గొప్ప సందేశమే కాక వారి జమాఅత్ సర్వ సభ్యుల రూపము కూడ. ఇమామ్ జమాఅత్ విషయములు చాలా అనివార్యమైనవి, ముఖ్యమైనవి, ప్రతి ఒక్కరు వినవలసినవి. ఖలీఫతుల్ మసీహ్ ఇట్లనిరి. ఇస్లాం అనగా శాంతి. ఇస్లాం అనగా అల్లాహ్ తఆలా, అతని ప్రాణులను ప్రేమించుట. ఇమామ్ జమాఅత్ అన్ని సమస్యలను ప్రత్యేకంగా మధ్య తూర్పు అంశమును ఎంతో వివేకముతో వివరించినారు. కనుక ఇమామ్ జమాఅత్ ఉపన్యాసము వినని వారేవరైనా యున్నచో వినవలెనని నేను వారందరిని కోరుచున్నాను.

మరొక మహిల అయిన కేలే గారిట్లనిరి. ఎంతటి ముఖ్యమైన కార్యక్రమములో పాల్గొనుటకు పోవుచున్నానో నేను ఊహించను కూడ లేదు. తప్పక పాల్గొనాలని చెప్పిన ఒక నా స్నేహితురాలిని సంతోషపెట్టుటకు నేను వచ్చితిని. కాని నేను వచ్చినందుకు చాలా సంతోషంగా యున్నాను. అన్ని వైపులా అనుకూల ఆలోచన గల ఇటువంటి సమావేశములో నేనెన్నడు పాల్గొనలేదు. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ సందేశము చాలా గొప్పగా యుండెను. ప్రతి జాతి, వంశము, మతమును ఇస్లాం ఆహ్వానించుచున్నదని నా లాంటి స్వల్ప విద్యావంతురాలి అయిన నేఉ కూడ అర్థము చేసుకున్నాను. అందుకే ఇస్లాం నుండి మనము భయపడవలసిన అవసరము లేదు. కాని మనము ముస్లిములను మంచిగా అర్థము చేసుకోవలసిన అవసరమున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మొత్తమ్మీద కేల్గిరిలో జరిగిన ఇంటర్వ్యూలు, ప్రెస్ కాన్ఫరెన్స్ వలన ఐదు మిలియన్ ప్రజల వరకు సందేశము చేరినది. కెనడా పర్యటనలో మొత్తమ్మీద లభించిన మీడియా కవరేజ్ వలన 32 టి.వి. చానళ్ల ఐదు భాషలలో వార్తలు ప్రసారమైనవి. ఆరు భాషలలో వివిధ రేడియో స్టేషన్ ద్వారా 30 వార్తలు ప్రసారమైనవి. వాటి ద్వారా ఎనిమిది లక్షల మందికి సందేశము అందినది. 227 పత్రికలలో 12 భాషలలో వార్తలు ప్రచురితమైనవి. వాటి ద్వారా 4.8 మిలియన్ ప్రజల వరకు సందేశము చేరినది. ఈ విధముగా మొత్తమ్మీద 60 మిలియన్ కంటే అధిక ప్రజల వరకు సందేశము చేరినది. అల్హందులిల్లాహ్.

ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహము. ఈ అనుగ్రహమును మనము గౌరవించవలెను. అల్లాహ్ తఆలా అనుగ్రహము మరింత పెరుగుటకు కెనడా అహ్మదీయులు ఇటు వైపు శ్రద్ధ చూపవలెను. అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం సందేశమును అందించు ఉద్దేశము మన పనులలో యుండవలెను. దైవ ఏకత్వమును ప్రపంచములో స్థాపించు ఉద్దేశము యుండవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ఎగురవేయు ఉద్దేశము యుండవలెను. అప్పుడే అల్లాహ్ తఆలా మన కార్యములలో శుభము కలిగించును. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! ఇప్పుడు నేను పీస్ విలేజ్ అహ్మదీయులకు తెలుపనది ఏమనగా అక్కడ తమ అహ్మదీ వాతావరణమును అక్కడ ఏర్పాటు చేయగలరు. నిజమైన ఇస్లాం ఉదాహరణను అక్కడ నెకొల్పుటకు ప్రయత్నించుము. నేను అక్కడ యున్నప్పుడు, తరువాత ఖిలాఫత్తో చూపిన ప్రేమ, వినయమును పెంచుటకు ప్రయత్నించుము. పెంచుచు పోవుము. మనము అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పాటు చేసుకోవాలను మన ఉద్దేశమును మరచిపోకూడదు. అతని ఆరాధనలో మనమెన్నడు అలసత్వం వహించకూడదు. అల్లాహ్ తఆలా వారిని, మిమ్ములను, నన్ను కూడ ఇందుకు అనుగ్రహించుగాక! (ఆమీన్). ☆ ☆ ☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................